# నెగ్లెక్టెడ్ చైల్డ్

మొక్కపాటి శ్రీరామచంద్రమూర్తి



ఆరోజు మంగళవారం. ఆగష్టు పద్దెనిమిదవ తారీఖు. ఉదయం పదిగంటలు దాటుతుంది. ఇసుక వేస్తేరాలనంత జనసమూహంతో కోర్టు కిటకిట లాడుతోంది. ఆరోజున గజదొంగ ధర్మారావు కేసు విచారణ ఎవరినోట విన్నా అదేమాట. పదకొండు గంటలు దాటింది. జడ్జిగారు న్యాయపీఠము పైకి వచ్చారు మౌనంగా అందరూ గౌరవ సూచకంగా నిలబడ్డారు. జడ్జిగారు కూర్చున్న వెంటనే అందరూ కూర్చున్నారు. ఆరోజు మిగతా కేసులన్నీ వాయిదా వేశారు గజదొంగ ధర్మారావుకేసు విచారణ ప్రారంభమైంది ముద్దాయిని ప్రవేశపెట్టారు. ఎఱ్ఱగా పొడుగ్గా ఉన్నాడు. ఉంగరాలజుట్టు. ఆజుట్టుకు తైల సంస్కారంలేదు. బాగా మాసిపోయిన గడ్డం. దాదాపు ముప్పై సంవత్సరాలుంటాయి. వచ్చి బోనులో నుంచొని న్యాయాధిపతికి నమస్కారం చేశాడు. రాజశేఖరంగారు ముద్దాయి తరపున న్యాయవాది. కేసువిషయం వివరించారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముద్దాయిని కొన్ని ప్రశ్నలు వేశారు తరువాత జడ్జిగారు ముద్దాయిని "నీవు చెప్పుకోవలసింది ఏమైనా వుందా?" అని ప్రశ్నించారు. ముద్దాయి "యువరానర్ : నాగురించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సేకరించిన విషయాలన్నీ యదార్థాలు. నేను నేరస్థుడనని ఒప్పుకుంటున్నాను. నాకు న్యాయస్థానం తగినశిక్ష విధించుతుందనే ఆసిస్తున్నాను. అయినా నేను కొంచెం చెప్పుకోవాల్సింది ఉంది. దానికి కొంచెం 'టైం' పడుతుంది. కోర్టువారు అనుమతించాలని ప్రార్థిస్తున్నాను" అన్నాడు.

కోర్టు అనుమతించింది చెప్పుకోవచ్చు" అన్నారు జడ్జి.

"యువరానర్ : నాకీనదవకాశ మిచ్చినందులకు చాల సంతోషిస్తున్నాను. నేను నాగత జీవితాన్ని గూర్చి పూర్తిగా చెప్పదలచు కొన్నాను. నేనుచెప్పేది అంతా యదార్థమే.

మానాన్నగారు పేరుమోసిన గొప్పధనవంతులు, ఈ చుట్టుప్రక్కల మాఅంత ధనికకుటుంబంలేదని చెప్పుకోవచ్చు. నేను వారి రెండవకుమారుణ్ని నన్ను చంద్రశేఖరం అనిపిలిచేవారు ప్రసిద్ధన్యాయవాదులు రాజశేఖరంగారు నా అన్నగారు ఆయనే మా నాన్న గారి జ్యేష్ఠకుమారుడు. మేమిద్దరమే ఆయనకుగల మగసంతానం, ఇంక యిద్దరు ఆడపిల్లలున్నారు. వారు నాకన్నపెద్ద. మానాన్నగారు నన్ను చిన్న తనంనుండే అతిగారాబంగా పెంచారు. అందరికంటె నామెడ ఎంతో ప్రేమగా ఉండేవారు. మాఅన్నయ్య రాజుకంటె ఎంతోబాగా చూచేవారు నా మీది ప్రేమతో అన్నయ్య అంటే ఈసడింపుగావుండేవారు రోజూనన్ను ప్రక్కలో పడుకోబెట్టుకోవటం, కబుర్లు చెప్పడం చేస్తూవుండేవారు అన్నయ్యను రోజుకి ఒక్కసారైనా దగ్గరికిపిలిచేవారుకాదు ఏ విషయంలోను అన్నయ్యకు సరిగాజరగలేదు. అన్నయ్య ఎంతో బాధపడేవాడు. కాని నాన్నగారికి భయపడి జాగ్రత్తగా ఉండేవాడు. అన్నయ్య పాఠాలు చదువక పోతే నాముందే తిట్టేవారు. కొట్టేవారు. చదువుకునే సమయంలోనన్ను ప్రక్కలో కూర్చోబెట్టు కునేవారు. అన్నయ్య నేలపై కూర్చుని చదివేవాడు. నేను చదువు విషయంలో కొంచెం చురుగ్గా వుండే వాడిని ఎప్పుడైనా పాఠాలు చెప్పలేకపోతే "రేపు చదివి చెప్పుబాబూ" అనేవారు. ఇలా ప్రతివిషయంలో నాకు ఎక్కువగా, అన్నయ్యకు తక్కువగా జరిగేది. నాకంటె పెద్దవాడిని నాముందేకొడుతూ, తిడుతూ నన్ను ముద్దుగా చూస్తూంటే అన్నయ్యను పెద్దవాడనే గౌరవంగా కాక చాలా తేలికభావంతో చూచేవాడిని. నాన్నగారిఅండచూచుకొని అన్నయ్య పై అధికారం చెలాయించేవాడిని. నాలో గర్వం బాగా తలఎత్తింది, ప్రతివిషయంలోనూ నామాటె నెగ్గేది. ఇకనా ఆహానికి అవధులులేవు అన్నయ్యను చాలా అసహ్యంగా చూచేవాడిని ఆటల్లో ఇద్దరం కొట్టుకున్నా, తిట్టుకున్నా, తప్పునాదైనా అన్నయ్యనే తిట్టేవారు. ఇంక నా పని పైలా పచ్చీసుగా ఉండేది.

ఒకసారి.

నేను హైస్కూలులో చదివేటప్పుడు, క్లాసులు మాని స్నేహితులతో కలసి సిగిరెట్లు త్రాగుతుండగా ఆ దోవనేవస్తూ అన్నయ్య నన్నుచూచి కోపంతో చెంపలు వాయకొట్టాడు, ఈ విషయం నాన్నగారికి తెలిసింది. అన్నయ్యను పిలిపించి "పెద్దవాళ్ళం మేముండగా మాతో చెప్పాలిగాని నువ్వు అలా కొడతావా" అని అన్నయ్యను కేకలేశారు. నన్ను పిలిపించి సిగిరెట్లు త్రాగవద్దని మామూలుగా చెప్పారు. ముందు కొన్ని రోజులు మానినా తరువాత మరల మొదలుపెట్టాను. ఈ విషయంలో తప్పు నాదైనా ఫలితం అనుభవించింది అన్నయ్య : అప్పటినుండే నా ఉనికిని చూస్తేనే భయపడిపోయే వాడు. ఇలా నాన్నగారి అండ చూచుకొని విఱ్ఱవీగేవాడిని. కాలక్రమేణా నా ప్రతాపం యింట్లో వాళ్ళపై నేగాక, బయట పిల్లలపై చూపడం ప్రారంభించాను. ఇతరుల పిల్లలను కొట్టేవాడిని. నా యిష్టంవచ్చినట్టు తిట్టేవాడిని. కొందరు తల్లి దండ్రులువచ్చి నాన్నగారితో ఫిర్యాదు చేశారు. కొందరు నాన్నగారికి భయపడి చెప్పేవారుకారు. మా మాష్టర్లు ఎన్నో విధాల భయపెట్టినా భయపడే వాడినికాను. నాన్నగారు నన్ను మందలించేవారు కారు. ఇలా నాబాల్యమంతా సరియైన శిక్షణలేకుండా గడించింది. అందరి దృష్టిలో ఎదెదల్లా నేను ప్యాసు అవటమే. హైస్కూలు జీవితంలోనే చెడు స్నేహాలు చెడు అలవాటులు ఏర్పడ్డాయి. నాన్నగారి దృష్టిలోకి వచ్చేవికావు. ఇంటికి ఆలస్యంగా వెళ్ళితే మా అమ్మగారు మందలించేవారు. నాన్న మాత్రం అమ్మనే "ఫ్రెండ్సుతో వెళ్ళివుంటాడని, లేకుంటే ఏ లైబ్రరీకో వెళ్ళివుంటాడని, తెలియకుండా మందలించరాదని" తిట్టేవారు, అప్పటినుండి అమ్మభయం

## చందా రేట్లు

# ప్రగతి

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 6-50 | 7-80 |
| 6 నెలలకు | 13-00 | 15-60 |
| 12 నెలలకు | 26-00 | 31-20 |

— సర్క్యులేషన్ మేనేజర్.


కూడా పోయింది. మూడు పూలు ఆరు కాయలుగా గడిచింది నా హైస్కూలు జీవితం. నాకో గ్యాంగ్ ఏర్పడింది. అందరికీ తలకో దురాల్వాటుండేది. అందరి అలవాట్లు నేను అలవరచుకొన్నాను. స్కూలు ఫైనల్ పరీక్షలు, పోలీసులకు డబ్బువేసి కాపీలు తెప్పించుకొని.వాచర్లను హడలుగొట్టనెట్టాను. మొదటి సారిగా మంచిమార్కులతో ప్యాసు అయినందుకు నాన్నగారు యింకా బాగా చూచారు. కాలేజీలో చేరాను. చేతిలో కొంచెం డబ్బు జాస్తిగా వుండేది. డబ్బు చేతిలో ఉండే సరికి మనస్సు పరిపరి విధాలుగా పోయేది. నా గ్యాంగు పెరిగింది. నా దురలవాట్లు అధికమయ్యాయి, నాన్నగారు యిచ్చే డబ్బు చాలక అన్నయ్యవద్ద. అమ్మవద్ద రహస్యంగా తీసుకునే వాడిని. సిగిరెట్లు, తిరుగుడు, పేకాట ఎక్కువ అయ్యాయి. కాలేజీ సమ్మెలకూ మా గ్యాంగే ముందంజవేసేది. ఎలాగో స్కూలుఫైనలు లాగునే పి. యు. సి. ప్యాసు అయ్యాను. నేను ప్యాసు అవటమే నాలోని దురలవాట్లను కప్పిపుచ్చాయి.

ఆ తరువాత బి. ఎ. లో చేరాను. అంతవరకూ ఎలాగో తప్పుడు దోవలు పట్టనెట్టకు వచ్చాను. బి. ఎ. మొదటి సంవత్సరములోనేనాచదువు హీన స్థితికి దిగజారింది. నా దురలవాట్లు ఉచ్ఛస్థితి నందుున్నాయి. కాలేజీకి వెళ్ళేవాడిని కాను. పగలల్లా నా గ్యాంగుతో తిరగటం, పేకాటలు ఆడటం, రాత్రి ప్రొద్దుపోయి యింటికి రావటము ఇలా జరిగేది ప్రతిరోజు. నా ప్రవర్తనను గూర్చి విషయాలు కొంచకొంచెం నాన్నగారికి తెలియవచ్చాయి. ఆయన చాలాసార్లు మందలించారు. కానిసుఖంలేకపోయింది మొక్కయి వంగనిది మ్రానై వంగుతుందా! పెద్దలు పెట్టిన సామెత ఎప్పుడూవృధాకాదు, డబ్బు యిచ్చేవారుకాదు నాన్నగారు అన్నయ్యకూడా నా ప్రవర్తననుగూర్చివిని వంశప్రతిష్టలనీ.పరువుప్రతిష్ట ఏవేవో ఉపన్యాసాలిచ్చేవాడు. నా తల్లి నా ప్రవర్తనను గూర్చి కంటనీరు పెట్టుకున్నా నా ప్రవర్తన మారలేదు. రోజూ యింట్లో గొడవ జరుగుతూ వుండేది. గొడవచేయగా చేయగా నాన్నగారు ఏదో కొంతడబ్బు యిచ్చేవారు నాకు. నా బృందానికి ఖర్చుకు ఆ డబ్బు చాలేదికాదు. ఇక కాలేజీకి స్వస్తిచెప్పాను. ఇంతలో డబ్బు సంపాయించుటకు మాకోమంచి అవకాశం వచ్చింది. అదేమిటంటే ఎలక్షన్లు. డబ్బుపెట్టి ఓట్లు కొనుక్కునే యీరోజుల్లో మా గ్యాంగుకు ఏంకొదవ? అక్కడకొన్ని ఓట్లు వున్నాయని యిక్కడ కొన్ని ఓట్లు వున్నాయని డబ్బు బాగా సంపాయించాం. ఖర్చు పెట్టుకున్నాం. నాన్నగారు యింట్లోంచి కదలవద్దని ఆంక్షపెట్టారు. ఆయనకు తను పెంచినమొక్క వృక్షమైందని తెలియదేమో? అందరిని ఎదిరించి వచ్చేవాడిని.

ఎన్నికలు అయిపోయాయి. మరల డబ్బుకొదవ డబ్బుకు తహ, తహలాడేవాళ్ళం.

ఒకరోజు అమ్మ అన్నయ్య ఇంటో లేరు.నాన్నగారుమంచినిద్రలోఉన్నారు. నెమ్మదిగా దిండుక్రింద తాళంచెవులుతీసి పెట్టెలోడబ్బు కొంత తీసుకున్నాను. ఇలా మాయింట్లోనే దొంగతనానికి నాందిపలికాను. తరువాత లెక్కతేడావచ్చి నాన్నగారు తనఖర్చు పెట్టినది మరిచిపోయానేమో! అనుకున్నారు.

ఇలా నాప్రవర్తన మితిమీరిపోయింది. ఇంటికి రావటమే తగ్గిపోయింది. నాన్న, అమ్మచెప్పి. చెప్పి విసిగి నా ఖర్మకు నన్ను వదిలివేశారు.

అన్నయ్య, అక్కయ్యల వివాహాలు జరిగిపోయాయి. నా ప్రవర్తన వల్ల వారి వివాహాలకు అటంకం వచ్చేదే. కాని భగవంతుని దయవలన అంతా సవ్యంగా జరిగిపోయింది. నా మీది బెంగతో నాన్నగారు మంచం పట్టారు. ఎన్నో విధాల ప్రతిమాలారు. అలా సంవత్సరం మంచంలో తీసుకున్నారు. దినదినాభివృద్ధి గాంచుతున్న నా ప్రవర్తన ఆయనకు మనశ్శోభాన్ని ఎక్కువ చేసింది.

ఒక రోజున ఆయన కన్నుమూశారు.

అప్పుడు కొంచెం బాధపడ్డాను.

నెల రోజులు యింటివద్దనే ఉన్నాను.

అలా నిగ్రహంగా ఉండలేకపోయాను.

మా బృందం నన్ను వదలలేదు. నేనూ వదలలేకపోయాను. అటు భర్త మరణానికి, ఇటు నా ప్రవర్తనకు కుమిలిపోతున్న మా అమ్మమాటలు నాకు చెవికి ఎక్కలా!

నాకు వివాహం చేద్దామనుకున్నారు.

కానీ నాకు పిల్ల నిచ్చేది ఎవరు?

నా వాటా ఆస్తి అడిగాను.

అడగ్గా, అడగ్గా ఒక లక్ష రూపాయలు ఇచ్చారు. వచ్చిన డబ్బుతో రకరకాల భోగాలు చవిచూచాను.

వ్యభిచారం, మొదలైన వ్యసనాలు అధికమయ్యాయి. ఆరు నెలల్లో అంతా హారతి కర్పూరంలా హరించిపోయింది. నా బృందానికి, నాకు ఖర్చులకు తగలబెట్టేశాను. ఇంటికి అప్పుడప్పుడు వెళుతూండేవాడిని.

అందరూ నేనంటే అసహ్యించుకొని తప్పుకు తిరిగేవారు.

అందరూ ముక్తసరిగా వుండేవారు.

వాళ్ళ ఆత్మీయత, ఆప్యాయత అందుకోలేకపోయాను.

వారు నా యందు చూపిన ప్రేమాభిమానాలకు గౌరవం యివ్వలేక పోయాను.

అటువంటప్పుడు వారు నన్నెలా ఆదరిస్తారు.

అన్నయ్య ప్లీడరు ప్రాక్టీసు పెట్టాడు.

నాకు డబ్బు అవసరం ఎక్కువ అయింది మాటిమాటికి అన్నయ్య దగ్గరకు వెళ్ళి బెదిరించేవాడిని. ఏదో కొంత యిచ్చి పంపేవాడు.

ఇక మా బృందం దొంగతనాలు మొదలు పెట్టింది.

మాకుతోడు ఒక దొంగలముఠా కల్సింది ఆ వూళ్ళో కొన్ని దొంగతనాలు చేశాము, పోలీసు ఆ చూకీ వచ్చింది. ఇక దేశంమీద పడ్డాము,

అనేక ఖూనీలు చేశాము బ్యాంకులు కొల్లగొట్టాము. దారి దోపిడీలు చేశాము. అనేక పేరులు మార్చుకొన్నాము

ఎన్నో వివాహాలు చెడగొట్టాము.

ఎన్నో ఘోరకృత్యాలు చేశాము,

పోలీసువారు వెంటబడితే మారువేషాలతో తప్పించుకొన్నాము డబ్బుకోసం పురిటింట్లో మున్న బాలింతరాలిని హత్యచేసిన కసాయిముఠా మాది.

మా సమాజంలో కొద్దో, గొప్పో చదువుకున్న వాణ్ణి నేనే. అందరూ నన్ను గౌరవంగా చూచేవారు. నేనే అమురాకు నాయకుణ్ణి. ధర్మారావు పేరుతోనే చాలాకాలం తిరిగాను. మాకు అనేకచోట్ల అనేక రకాల ముఠాలుకలిసేవి. దేశంలో భయానక బీభత్సాన్ని లేవదీశాము. ప్రజా జీవితానికి అంతరాయం కలిగించాము.

కొంతమంది ప్రజానాయకులేవాళ్ళ స్వార్థాలకోసం మమ్మల్ని ఉపయోగించు కొన్నారు.

రోజు, రోజుకి మా అఘాయిత్యాలు అధిక

[మిగతా 36 వ పేజీలో]

# నెగ్‌లెక్‌టెడ్ చైల్డ్

[24 వ పేజీ తరువాయి]

మయ్యాయి.

అనేకమంది స్త్రీల జీవితాలు నాశనం చేశాము

అందంగా వున్న ఆడపిల్ల కనిపిస్తే చాలు ఏదో విధంగా వేటాడి వాళ్ళ జీవితాలు నాశనం చేశాము.

ఇలా పది సంవత్సరాలు దేశంలో తిరిగాము. అందరి హృదయాల్లో గజదొంగ ధర్మారావు అలా రం అయ్యాడు, బోలెడంత ధనాన్ని సంపాదించాం సుఖంగా అనుభవించాం.

గవర్నమెంటు వారు స్పెషల్ పోలీసు శాఖను మమ్మల్ని పట్టుకొనుటకు నియమించింది.

మా ముఠా టూపులుగా చీలిపోయి దేశంలో తలో మూలకు బయలుదేరాము.

నా ముఠాతో నేను తిరుగుతూ తిరుగుతూ మా వూరు చేరుకున్నాను. ఊరి బయట రహస్యంగా ఉండే చోటున మకాం పెట్టాం. పగలల్లా మారు వేషాలతో ఊళ్ళోతిరిగి సాయంకాలానికి మా బసకు చేరుకునే వాళ్ళం.

రాత్రిపూట మా కార్యక్రమం సాగించేవాళ్ళం. అన్నయ్య లాయరుగా మంచి పేరు సంపాయించా డని విన్నాను.

నా ఆస్థి విషయంలో అన్యాయం జరిగిందనే బాధ నాలో పీడిస్తోంది. అన్నయ్యపై ద్వేషం పెరిగింది.

అక్కడే దొంగతనము చేయాలను కున్నాను. ఒకరోజు

అర్థ రాత్రి పన్నెండు గంటలకు మా ముఠాను బస దగ్గర వుండమని చెప్పి నేను బయలు దేరాను. ఒక అరగంటలో ఇంటిని చేరుకున్నాను చాలా మార్పు వచ్చింది.

దొడ్డివైపున వున్న గోడమీద నుంచి లోపల ప్రవేశించాను. వేసవికాలం. తలుపు తీసివుంది, మధ్య హాలులో ఎవరో పడుకొని వున్నారు. హాలులో బెడ్ లైటు వెలుగుతుంది.

మధ్య హాలులో పడుకున్నది అమ్మ.

బాగా కృశించి పోయింది.

అలా చూస్తూ కాసేపు నిలుచున్నాను.

ఇంతలో ఒంటిగంట కొట్టింది.

ప్రక్కగదిలో ఫ్యాన్ వేసివుంది. లైటు వెలుగుతోంది. నెమ్మదిగా గదిలోకి వెళ్ళాను. అన్నయ్య లేడు. వదిన పడుకొని వున్నది,

నెమ్మదిగా లైటు ఆర్పాను. నా బ్యాటరీ సహాయంతో పెట్టె తెరిచాను. కొంతడబ్బు, బంగారం దొరికింది, అవి తీసుకుని బయలు దేరాను. నా బ్యాటరీ వెలుగు మంచంపై నున్న వదినమీద పడింది. ఆమె కంఠంలో తళుక్కున మెరిసింది. దగ్గరకు వెళ్ళి చూచాను.

చంద్రహారం!

నెమ్మదిగా చేయిపెట్టి తీయబోతున్నాను. ఇంతలో ఆమె లేచి "ఎవరు! ఎవరు" అని అరచింది.

అరిస్తే చంపుతానని భయపెట్టా. హారం పట్టుకు లాగుతున్నా ఆమె "దొంగ, దొంగ" అని అరచింది.

"ఆ, దొంగా! ఎక్కడ, ఎక్కడ" అంటూ అమ్మ వచ్చింది. గుమ్మం దగ్గరకు.

గబ గబా ఆమెను పడద్రోసి బయటకు పరిగెత్తాను. పోలీసులు ఆచూకీ మొదలుపెట్టారు, నేను మా అమ్మను పడద్రోసిన ఫలితంగా ఆమెకు బలమైన దెబ్బలు తగిలినవి. హాస్పిటల్‌లో చేర్పించారని విన్నాను. ఆమె కొన్నాళ్ళు తీసుకొని చనిపోయింది.

ఈ వార్త విని ఎంతో కుమిలిపోయాను.

ఆటు తండ్రిగారికి మానసికంగా బాధ కలిగింది ఆయన మరణానికే కారకుడనయ్యాను.

నాలో ఏదో మార్పు వచ్చింది అప్పటినుండి. ముఠావాళ్ళు ఎంత గొడవచేసినా దొంగతనానికి బయలుదేరేవాడినే కాదు. చివరిసారిగా తల్లి భౌతిక దేహాన్ని చూడాలనిపించింది, నాలో తెగింపులేదు. నా ముఠా కదలనీయలేదు.

అమె చావుకు కారకుడనై కడసారిగానైనా చూడలేకపోయాను. శ్మశానం చాటునుండే ఆమె చితిని చూచాను. ఆ రోజునుండే నాలో వింత మార్పు వచ్చింది.

త్రాగుడు త్రాగబుద్ధికాలేదు.

దొంగతనాలు చేయబుద్ధికాలేదు. ముఠావాళ్ళు నా మార్పుకు ఆశ్చర్యపడ్డారు. ఇక లాభంలేదనుకొని నేను నిద్రలోనున్న సమయంలో నన్ను వదిలి వెళ్ళిపోయారు, అలాగే కొన్నాళ్ళు ఆ గుడిసెలూ, మెట్లలూ తిరుగుతూ గడిపాను.

ఒక రోజు.

మిట్ట మధ్యాహ్నం బాగా అకలివేసింది. ఎండ తీవ్రంగావుంది. ఆ చుట్టు ప్రక్కల మంచినీళ్ళు కూడ లేవు. బాగా దాహంవేసింది దగ్గరలోనున్న పల్లెలోకి వెడదామనుకొన్నా కానీ నడిచే శక్తిలేదు. దప్పికతో పడియాను. స్పృహవచ్చినతర్వాత చూస్తే హాస్పిటల్‌లో వున్నాను. చుట్టూపోలీసులు వున్నారు. నేను పూర్తిగా మారిపానని చెప్పినా ఈ సమాజం విశ్వసించదు. నా అన్నగారు నాలో మార్పువచ్చిందని గ్రహించారు. జైలులో వుండగానే అక్కడకు వచ్చి నా ఆస్థి అంతా భద్రంగా వుందనీ, నాన్నగారు చెప్పినప్రకారం చేశాననీ చెప్పారు.

ఆయనకు నాముఖం చూపలేకపోయాను. నాపై ప్రేమకొద్దీ నాతరపున వకాల్తా పుచ్చుకున్నారు, ఈ కృతఘ్నుడికి శిక్షలేకుండా ప్రయత్నించటమా!

వద్దు!

ఒక బందిపోటుదొంగని, ఖూనీకోరును, త్రాగుబోతుని, తల్లితండ్రులను పొట్టనపెట్టుకున్న ఘాతకుణ్ణి, సమాజం వదిలిపెట్టకూడదు, తగినశిక్ష విధించాలి. నా పాపాలకు ప్రాయచిత్తంలేదు."

ఒక్కసారి ఆగిపోయాడు ధర్మారావు.

అంతా విస్మయంగా అతనివైపు చూస్తున్నారు. మరల అతను

యువరానర్!

ఒక్క విషయం.

నేను యీ సమాజంలో ఘాతకుడుగా, ద్రోహిగా కావటం! నా అన్నగారంటె తేలికభావం ఏర్పడటానికి కారణం? నేను యిటువంటి మానవాధముణ్ని అవటానికి కారణం? నా నైతికపతనానికి కారణం!

ఏమిటి.

అంటె

నా దృష్టిలో నాతల్లి, తండ్రులు సరైనశిక్షణ యివ్వకపోవటమే కారణం. పిల్లలపై మమకారా లుండవచ్చు. ఒకబిడ్డపై కన్న ఇంకొకబిడ్డపై ప్రేమ ఎక్కువ ఉండవచ్చు.

కానీ!

ఇది వ్యత్యాస రూపంగా వ్యక్తపరిస్తే ఎలా వుంటుందో నా జీవితమే ఒక ఉదాహరణ

అంటే అందరి జీవితాలు అలా వుంటాయని కాదు.

ఇలా వుండకుండా వుండాలని కోరుచున్నాను.

నా జీవితంలాగా ఎవ్వరి జీవితాలు చేయవద్దని నా ప్రార్థన పిల్లల పెంపకం విషయంలో తల్లి, తండ్రులు తమ బాధ్యతలు సరిగా నిర్వహిస్తే వారు భవిష్యత్తులో సత్ప్రవర్తకు లవుతారు

అలాకాక,

నాలా అలక్ష్యితుడుగా వుండే సంఘ విద్రోహి అవుతాడు. (A Neglected Child will become a dangerous citizen.)

నా తల్లిదండ్రులు నన్ను సరైన శిక్షణతో పెంచితే నా జీవితం యింకొక రకంగా వుండేదేమో!

యువరానర్!

నాకు యీ అవకాశాన్ని యిప్పించినందులకు కృతజ్ఞుడను అని తల వంచుకున్నాడు.

★

# నేను అమాయకుడినా?

[35 వ పేజీ తరువాయి]

విషయం లలిత ఉత్తరం రానేదాకా నాకుతెలియదు. విశానిశాలు నీకుతెలుసు. రాజుకి నచ్చజెప్పు అతడి అనుమానాన్ని తొలగించి వారిద్దరినీ కలుపు. మనం ఇంక అక్కడ ఉండవద్దు. నాలుగైదు రోజుల్లో అక్కడ్నించి వెళ్ళిపోదాం రాజుని అడిగానని చెప్పు.

ప్రకాశం.

మూడుఉత్తరాలూ జేబులోమీద పడేశాను. నాలో ఏమన్నా పొరపాటుఉందేమో,నాలోనేను తర్కించుకున్నాను. లలిత ఆత్మహత్య చేసుకొనే అంత పరిస్థితి ఎందుకుఏర్పడ్డది! నిజమే. నేను లలితని అనుమానించాను, ఇది బయటికితెలిస్తే ముఖ్యంగా మాధురికీ, ప్రకాశానికీ తెలిస్తే, ఎంత అభాసుఅయ్యేది అందుకే లలిత ఆత్మహత్య చేసుకుందామనుకొన్నది. లలిత, ప్రకాశం చిన్నప్పటినుంచీ చనువుగా ఉండేవారు. అయినా మాసలుగురిమధ్య ఈ అనుబంధం ఏనాటిది. ఈ నాటివరకు అది చెడిపోకుండా ఉన్నది. నిజంగా నేను ఫూల్‌ని, మాధురి ప్రేమని అర్థంచేసుకోలేక పోయాను, లలిత మనసు అర్థంచేసుకోలేకపోయాను. వెంటనే లెటర్ పాడ్‌తీసి లలితకి ఉత్తరం వ్రాయటానికి ఉపక్రమించాను.

ఇంతకీ నేను అమాయకుడినా!

★